సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 18 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం | 23.04.2025





4 లో

27 నుంచి రేవంత్‌రెడ్డికి

## కౌంట్ డౌన్ స్టార్ట్

- మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

- సత్తా చాటిన కొడకండ్ల టీజీ ఆర్ఎస్‌జేసీ
- రాష్ట్ర స్థాయిలో మెరిసిన విద్యార్థులు



పి.స్వాతి 468/470 (ఎంపీసీ)



బి.పావని 438/440 (బైపీసీ)



జె.పల్లవి 993/1000 (ఎంపీసీ సెకండ్ ఇయర్)

జనగామ జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికల హవా కొనసాగింది. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 3,143 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 1,737 మంది (55.27 శాతం), ద్వితీయ సంవత్సరంలో 3,046 మందికి గాను 1,970 మంది (64.67 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 1,108 మందికి 549 మంది ఉత్తీర్ణులు కాగా ద్వితీయ సంవ 1,031 మందికి 664 పాస్ అయ్యారు. మొత్తంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాల్లో బాలికలదే హవా కొనసాగింది. ఇక ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీ విద్యార్థులు తమ సత్తా చాటారు. జిల్లాలోని కొడకండ్ల మండలంలో ఉన్న టీజీ ఆర్ఎస్‌జేసీ 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. ఈ గురుకులం నుంచి ప్రథమ సంవత్సరం ఎంపీసీలో స్వాతి 468/470, బైపీసీలో పావని 438/440 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించారు.

- మన చౌరాస్తా, నెట్ వర్క్

మరిన్ని కథనాలు లోపలి పేజీల్లో

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

General News

ఇంటర్ ఫలితాల్లో టీజీ ఆర్ఎస్జేసీ

# ప్రభంజనం

- స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఇద్దరు విద్యార్థినులు
- నూరు శాతం ఫలితాలతో ఆదర్శంగా నిలిచిన కొడకండ్ల గురుకులం






**కొడకండ్ల, మన చౌరాస్తా:** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో కొడకండ్ల మండల కేంద్రంలోని టీజీ ఆర్ఎస్జేసీ గురుకుల విద్యార్థులు ప్రభంజనాన్ని కొనసాగించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 70 మందికి 70 మంది ఉత్తీర్ణులైనారు. ప్రథమ సంవత్సరంలో 80 మంది 79 మంది ఉత్తీర్ణతను సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో జక్కుల పల్లవి 993, సీహెచ్ స్పందన 992, బైపీసీలో రుచిత 990, నర్మెట్ట అశ్విత 989, మహాలక్ష్మి 989 మార్కులు సాధించి సత్తా చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో స్వాతి 468, యామిని, అక్షర, అన్నవి, చాతుర్య, సోనాలిక, కావ్య, అక్షయలు 467 మార్కులు సాధించారు. బైపీసీలో పావని 438, స్పందన, అలేఖ్య, సింధు, శివాని, నిఖితలు 437 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో స్వాతి, బైపీసీలు పావని టాపర్లుగా నిలిచి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఉత్తమ ఫలితాలతో పాటు మంచి మార్కులు సాధించి కళాశాల ఖ్యాతిని విద్యార్థులు ఇమిడింప చేయడం పట్ల స్థానిక ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్




కుమార్ అభినందించారు. అలాగే గిర్ని తండాలోని జ్యోతిబాపూలే గురుకులంలో ప్రథమ సంవత్సరంలో 67 మందికి 57 మంది, ద్వితీయ సంవత్సరంలో 60 మందికి 501 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ స్నేహలత తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన దర్జీ బిడ్డ



**కొడకండ్ల, మన చౌరాస్తా :** కొడకండ్ల మండలం ఏడు నూతల గ్రామానికి చెందిన నిరుపేద దర్జీ కుమార్తె అధిక మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచింది. ఏడు నూతల గ్రామానికి చెందిన నూతనగంటి శ్రీను, రజినీ దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. నూతనగంటి దుర్గా భవానీ 10వ తరగతి వరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించింది. తమ కూతురును ఉన్నతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో తల్లిదండ్రులు దుర్గ భవానీని అనుమకొండలోని సిగ్మా కళాశాలలో ఇంటర్మీడియట్లో చేర్పించారు. నిరంతరం కష్టపడుతూ ఆర్థికంగా భారమైనప్పటికీ తనను ప్రయోజకురాలిని చేయాలని సంకల్పించిన తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకూడదని లక్ష్యంతో దుర్గ భవానీ శ్రద్ధగా చదువుకుని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 990 మార్కులు సాధించి తల్లిదండ్రుల కళ్లలో ఆనందాన్ని నింపింది. నిరుపేద దర్జీ కుమార్తె ప్రతిభను చాటుకుని అత్యధిక మార్కులు సాధించడంపై గ్రామస్తులు దుర్గాభవానీని అభినందించారు.





## బచ్చన్నపేట కస్తూర్బాపాఠశాల..

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రైవేటు విద్యాసంస్థల దీటుగా ప్రభుత్వ రంగంలో విద్యార్థులు తమ ఫలితాలు సాధించారు. బచ్చన్నపేట కస్తూర్బా బాలికల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం 49 విద్యార్థులకు 46 మంది పరీక్ష హాజరు కాగా 43 మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా మొదటి సంవత్సర విద్యార్థులు 49 మంది ఉండగా 48 మంది విద్యార్థులు పరీక్ష హాజరుకాగా 43 మంది ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్డబ్ల్యు లో కె.పావని 962/1000 సాధించి మండల టాపర్గా నిలిచింది. అలాగే సీఈసీ ద్వితీయ సంవత్సరంలో కె.సరిత 918/1000 సాధించి మండల స్థానంలో నిలిచింది. అలాగే మొదటి సంవత్సరం ఎంపీఎస్ డబ్ల్యూ లో 500 మార్కులకు గాను 487 మార్కులు, మొదటి సంవత్సరం సీఈసీలో 500 మార్కులు గాను 433 మార్కులు సాధించారు. కస్తూరి బాలికల పాఠశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులు 93 శాతం, మొదటి సంవత్సర విద్యార్థులు 90 శాతం ఫలితాలు సాధించి జనగామ జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచినందుకు కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ గీత విద్యార్థులను అభినందించారు.

### మోడల్ స్కూల్...





బచ్చన్నపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ నుంచి ఇంటర్ రెండవ సంవత్సరంలో 52 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 47 శాతం ఉత్తీర్ణత సాధించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపీసీలో లిఖిత అనే విద్యార్థిని 981/1000 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. బైపీసీలో బి.రమ్య 951 మార్కులు సాధించింది. కొన్నె గ్రామానికి చెందిన పసుల పావని సీఈసీలో 913 మార్కులతో టాపర్గా నిలిచింది.





## మట్టిలో మాణిక్యాలు..



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలోని హన్మకొండ రోడ్ లో ప్రఖ్యాత ప్రెస్టన్ జూనియర్ కళాశాల ఐపీఈ మార్చ్ 2025 ఫలితాల్లో ఎంపీహెచ్డబ్ల్యు జిల్లా టాపర్ గా నిలిచి ప్రభంజనం సృష్టించింది. ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులు కే.రమ్య 958/1000, కే.స్నిగ్ధ 954/1000, పి.వైశాలి 932/1000, ఎం జోత్స్న 931/1000 అత్యధిక మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో జి.దైవాని 488 /500, కే.సహారా 481/ 500, వి.దీపిక 481/500, బి. కృష్ణవేణి 471/500, పి.అను 471/ 500, ఎం.అంజిమణి 458/500, ఎం.శాంతి 455/500, మార్కులతో విజయ దంకా మోగించగా, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో జి.చింటూ 883/1000, బైపీసీలో కె.రాజకుమార్ 875/1000 మంచి మార్కులు సాధించారు. ఆయా విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందాన్ని యాజమాన్యం విద్యావేత్త కె.ఎం జాన్, జయమని జాన్, కళాశాల ప్రిన్సిపాల్ పి.ఎజ్రా అభినందించారు.




# సత్తా చాటిన ఎస్ఎస్వీ కళాశాల

**జనగామ, మన చౌరాస్తా :** ఐపీఈ మార్చ్ 2025 ఫలితాల్లో జనగామ జిల్లా కేంద్రంలోని సూర్యాపేట రోడ్డులో ఉన్న శ్రీసాయి వాణి (ఎస్ఎస్వీ) ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. జనగామ జిల్లాలో జిల్లా మొదటి ర్యాంక్ తో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతం 95 శాతం సాధించిన ఏకైక కళాశాలగా ఎస్ఎస్వీ నిలించింది. ద్వితీయ సంవత్సరంలో ఎంపీహెచ్డబ్ల్యు (F) గ్రూపులో మామిడాల ప్రవళిక 936/1000 మార్కులు సాధించింది. ఎంఎల్టీలో 1000 మార్కులకు 919 మార్కులతో నాగారపు అర్జున్ జిల్లా స్థాయిలో ర్యాంకులను సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరంలో ఎంపీహెచ్డబ్ల్యు (F) గ్రూపులో సామల గాయత్రి 476/500 మార్కులు, ఎంఎల్టీలో కర్రే ఉమేష్ కుమార్ 452/500 మార్కులతో డివిజన్ స్థాయిలో ర్యాంకు సాధించాడు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు అందరినీ కళాశాల కరస్పాండెంట్ కుటిగంటి రమేష్ , కళాశాల ప్రిన్సిపాల్ దూసరి నవీన్ కుమార్, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కూరేళ్ల పరశురాములు, అధ్యాపకులు బిర్యాని రవి, సుస్మిత, సువర్ణ అభినందించారు.







General News

# మెరిసిన మైనార్టీ విద్యార్థులు

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాలుర1 విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో కార్పొరేట్ స్థాయి మార్కులతో విజయ దుందుభి మోగించారు. తెలంగాణ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్ బాబు తెలిపారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో జి.అక్షయ్ 939/1000, జె.సిద్ధార్థ 933/1000, ఎంపీసీ విభాగంలో జే. అనివాస్ 927/1000, ఏం.సుజిత్ 841/1000 సాధించారని తెలిపారు. ఇక బైపీసీ మొదటి సంవత్సరంలో ఏం విష్ణువర్ధన్ 430/440, సి.హెచ్ కార్తీక్ 412/440, ఎంపీసీ విభాగంలో కుద్దూస్ 433/470, కె. ఆనంద్ 432/470 సాధించారని తెలిపారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించామని, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల కోఆర్డినేటర్ ఐ.వీరాచారి తో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.










## భూ సమస్యల పరిష్కారమే

# లక్ష్యంగా 'భూ భారతి'

- **భూ భారతిలో అధికారాల వికేంద్రీకరణ**
- **నిర్ణీత గడువులోపు భూమి మ్యుటేషన్**
- **జియో మ్యాపింగ్‌తో పక్కాగా హద్దులు**
- **జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**నర్మెట, మన చౌరాస్తా :** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, దీనిపై రైతులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నర్మెట మండలంలోని అమ్మాపూర్ రోడ్డులోని కేఎస్ఆర్ గార్డెన్స్‌లో, తరిగొప్పుల మండలంలోని రైతు వేదికలో భూ భారతి (ఆర్ఓఆర్) చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం జనవరిలో గెజిట్ రూపంలో తెచ్చిందన్నారు. సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాల్లో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో లేని రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఈ భూ భారతి చట్టంలో ఉందని, అంతేకాకుండా ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించిందని వెల్లడించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాల్లో రికార్డులు ప్రదర్శించడం (డిస్ ప్లే) జరుగుతుందన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు, భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో సెక్షన్ - 4 (4) కింద తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అంతకుముందు భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అదే విధంగా సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను అడుగగా, వాటిని కలెక్టర్ నిశితంగా వివరించి నివృత్తి చేశారు. సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్లు మహిపాల్ రెడ్డి, రామానుజచారి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలి

- **అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ గ్రామంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఎలాంటి అలసత్వం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ పరిశీలనలో డీటీ సీఎస్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# యోగాసాధనతో సంపూర్ణ ఆనందం, ఆరోగ్యం

**చిట్యాల, మన చౌరాస్తా :** ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతినిత్యం యోగా సాధన చేయాలని ఆయుష్ డిపార్ట్మెంట్ చిట్యాల హోమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తయ్యబా అన్నారు. చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయుష్ డిపార్ట్మెంట్ హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవులు ఉన్నందున ప్రతినిత్యం యోగా సాధన చేసుకునేందుకుగాను అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు యోగా చేసి ఆరోగ్యంగా ఆనందంగా ఉంటూ సాధన చేయాలని ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యార్థులు నిత్యం చదువు పట్ల ధ్యాస నిలిపేందుకు ధ్యానాన్ని సాధన చేయాలని సూచించారు. యోగా శిక్షకులు బజరంగ్ ప్రసాద్, వైష్ణవి పలు యోగాసనాలను ప్రదర్శించి వాటి సాధన తో కలిగే ప్రయోజనాలను ఫలితాలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.మాధవి, హోమియో డిస్పెన్సరీ ఫార్మసిస్ట్ సరిత, ఫిజికల్ డైరెక్టర్ జానకి, ఉపాధ్యాయులు మధుమతి, శ్రీనివాస్, పద్మజ, కోణం శ్రీనివాస్, కవిత సైదులు, ప్రసన్న, శైలజ, శంకరయ్య, సౌమ్య, శ్రీనివాస్, తిరుమల తదితరులు పాల్గొన్నారు. చిట్యాల హోమియో డిస్పెన్సరీలో ప్రతి రోజు ఉదయం 7 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు ఉచిత యోగా శిక్షణ ఉంటుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తయ్యాబా కోరారు.



# 27 నుంచి రేవంత్‌రెడ్డికి కౌంట్ డౌన్ స్టార్ట్

- **కేసీఆర్‌కు పదవులు ముఖ్యం కాదు.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యం**
- **మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ**

**జనగామ /ఎల్కతుర్తి, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రంలో ఏడాదిన్నర కాలంగా రాక్షస పాలన సాగుతుందని, ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈనెల 27న ఎల్కతుర్తి మండలంలో చింతలపల్లిలో జరిగే బీఆర్ఎస్ సభ నుంచి రేవంత్ రెడ్డి సర్కారుకు కౌంట్ డౌన్ మొదలవుతుందని వారు అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ భాస్కర్, హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తో కలిసి వారు ఎల్కతుర్తిలో సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న రజోత్సవసభ కేసీఆర్ సభ ఎప్పుడెప్పుడా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ సభకు తరలివచ్చేందుకు సన్నద్ధమవుతున్నారని తెలిపారు. కేవలం పార్టీ శ్రేణులే కాదు, ప్రజలు కూడా మేమంతా స్వచ్ఛందంగా వస్తామంటూ సందేశాలు పంపుతున్నారని తెలిపారు. ఇది కాంగ్రెస్ తిరుగుబాటు సభ అని ప్రజలు అభినందిస్తున్నారని ఆయన అన్నారు. బహిరంగ సభకు రావడానికి తమకు వాహనాలు దొరకడం లేదు అని ప్రజలు చెబుతున్నారని, దీన్ని బట్టి సభకు ఎంత ఆసక్తి ఉందో తెలుసుకోవచ్చని అని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని తెలిసి కేసీఆర్ ఆనాడు కేంద్ర మంత్రి పదవిని, డిప్యూటీ సీఎం పదవిని వదిలేశారని గుర్తు చేశారు. తనకు పదవులు ముఖ్యం కాదు తెలంగాణ రాష్ట్రం ముఖ్యం అని చెప్పిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, 2014 కంటే ముందు పరిస్థితులను తెలంగాణలో కాంగ్రెస్ తీసుకువచ్చిందని, రైతుల పొలాలకు నీళ్లు అందక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తాగేందుకు నీళ్లు కూడా రావడం లేదని తెలంగాణను ఆగం చేస్తే కేసీఆర్ చూస్తూ ఊరుకోరన్నారు. కేసీఆర్ కు వరంగల్ అంటే ఎంతో ప్రేమని కేసీఆర్ జనం గుండెల్లో ఉన్నారని, ఏం సందేశం ఇస్తారని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ రజోత్సవ సభకు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, కడారి రాజు, ఎల్తూరి స్వామి, తంగెడ మహేందర్, తంగెడ నగేష్, పోరెడ్డి రవీందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు కోమ్మిడి మైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బొంకురి కార్తీక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతురి శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాతురి చంద్రమౌళి, అంబాల రాజు కుమార్, చిట్టి గౌడ్ శ్రీకాంత్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



**జనగామలో ఘన స్వాగతం**

హైదరాబాద్ నుంచి వరంగల్ ఎల్కతుర్తి బీఆర్ఎస్ రజతోత్సవ సభాస్థలి పర్యవేక్షణకు వెళ్తున్న ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీకి జనగామలో బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా ఆయన చౌరాస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పులామాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 25 వసంతంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఈ నెల 27న నిర్వహించనున్న రజతోత్సవ సభ దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం, సాజిద్, సయ్యద్ జహంగీర్, యాకుబ్ పాషా, యువజన నాయకులు గులాం, జానీ, అన్వర్ పాషా, అక్తర్ పాషా, అమీర్, రిజ్వాన్, ఆమెర్, సయ్యద్ ఫజల్, రాజకుమార్, పానుగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.

# మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడిగా గోనెల

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టిఎంకె ఎంకెఎస్) స్టేషన్ ఘన్ పూర్ మండల అధ్యక్షుడిగా గోనెల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా లింగనబోయిన రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ లో సోమవారం జరిగిన మండల సదస్సులో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా గోనెల వెంకన్న(స్టేషన్ ఘన్ పూర్), ప్రధాన కార్యదర్శిగా లింగనబోయిన రాజు(ఇప్పగూడెం), ఉపాధ్యక్షులుగా చెన్నూరు వెంకటేశ్వర్లు (శివునిపల్లి), కోల పెద్ద సోమయ్య (నమిలిగొండ), పర్ష బాలకృష్ణ (కోమటిగూడెం), భాషబోయిన సంపత్ (పామునూర్), సహాయ కార్యదర్శులుగా ఎలబోయిన ఉప్పలయ్య, మల్లెబోయిన వెంకటయ్య, కట్ట శ్రీకాంత్, కోశాధికారిగా మారబోయిన రమేష్, మహిళా కన్వీనర్ గా పిట్టల స్వరూప, 24 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.






# చెరువు, కుంటల ఎఫ్‌టీఎల్‌లను కాపాడాలి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని రంగప్ప చెరువు, గార్లకుంట బండ కుంట, కొత్త కుంట, బతుకమ్మ కుంట (ధర్మోనికుంట), మూలోని కుంట శిఖం భూముల పరిరక్షణకు ఎఫ్టీఎల్ బఫర్ జోన్ పరిధిని నిర్ణయించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి, జోగు ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రంగప్ప చెరువు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రంగప్ప చెరువు చుట్టు నివాసాలతో పాటు చెరువు శిఖం, ఎఫ్టిఎల్ భూమిలో అక్రమంగా వెలిసిన వెంచర్ల వల్ల చెరువు విస్తీర్ణం కుచించుపోతుందన్నారు. అక్రమార్కులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు గత ప్రభుత్వం హయాంలో పాలకుల అధికారుల అండదండలతో అక్రమంగా వెంచర్లు చేసి ప్లాట్లు చేసి రోడ్లు వేసి అమ్మారని ఫలితంగా చెరువు విస్తీర్ణం తగ్గిపోయిందని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెరువు, కుంటల భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, నాయకులు ధరావత్ మహేందర్ నాయక్, భూనాద్రి వెంకటేష్, గంగారబోయిన మల్లేష్ రాజ్, మేడ ఆనంద్, కోయల్ కార్ సత్య, రాంజీ సుధాకర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వరస్వామికి అష్టదళ పాదపద్మ ఆరాధన

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా చిల్పూర్ శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజ, (బంగారు పద్మాలతో) వైభవంగా నిర్వహిచారు. శ్రావణ నక్షతం పురస్కరించుకొని మూలమంత్ర హవనము స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనారు. కార్యక్రములో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కిరణ్మయి, అన్నమనేని హనుమాన్ ప్రసాద్, అనుష రూ.516 చెల్లించి అష్టదళ పాదపద్మారాధన సేవలో పాల్గొన్నారు. ఈవో లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేశ్, జూనియర్ అసిస్టెంట్ మోహన్, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వరంగల్ కు చెందిన సత్యనారాయణ విజయ హైదరాబాద్ కు చెందిన పేరి లక్ష్మణ్ రావుశర్మప్రభావతిలు అన్నదాన వితరణ చేశారు.



# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

## సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** మే ఒకటో తేదీ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమంలో భాగంగా జనగామ పట్టణ కేంద్రంలోని అన్ని వార్డుల్లో సీపీఎం, సీఐటీయూ జెండాలు ఆవిష్కరించాలని మేడే కార్యక్రమంలో కార్మికులు, రైతాంగం, కూలీలు, ప్రజలందరూ పాల్గొని మేడే ను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జనగామ పట్టణ కార్యాలయంలో జనగామ శాఖ కార్యదర్శిల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రజా ఉద్యమాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పురుడు పోసిన జనగామ కేంద్రం కాబట్టి మేడే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, వ్యతిరేక ప్రచార, వ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహిస్తామన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఈ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ ఎర్రజెండా చేత పట్టుకొని నైజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారని గుర్తుచేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని తుంగలో తొక్కి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా నినాదాలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌ను తీసుకొచ్చి కార్మికుల హక్కుల్ని కాలరాస్తుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది, గోపి ఎండి అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య, బొట్ల శ్రావణ్, రామకృష్ణమూర్తి, ధరావత్ మహేందర్, భూనాద్రి వెంకటేష్, గంగరబోయిన మల్లేష్ రాజ్, మేడ ఆనందం, మాదాసు సుధాకర్, బాలస్వామి, కర్ణాకర్, బూడిద అంజమ్మ, పద్మ, మమత, వరలక్ష్మి, రేణుక తదితరులు. పాల్గొన్నారు.

